


అధ్యాయము- 4

రామాయణము - సైన్సు

మానవ చరిత్రలోనే అపురూపమైన ఆదికావ్యము. ''శ్రీమద్రామాయణము'' ఇది చంధస్సులలో ప్రణవంవలె కావ్యములలో ప్రధమకావ్యం! పురాణపురుషులలో పుణ్యపురుషుడు శ్రీరామచంద్రమూర్తి. ఆచంద్రార్కము నిలిచివుండుటకే ఆదికవి వాల్మీకి మనకందించిన అమృతమే ఈ రామాయణకావ్యము. ఇది కేవలం కవితావస్తువేగాక, చారిత్రాత్మికమైన ఇతిహాసము కూడా! ''ఇతిహాసము'' - అటే యదార్ధకధను ఆధారంగా చేసుకొని చెప్పడిన చరిత్ర. అంతేగాని ఊహాగానముకాదు. ఈ రోజులలో నవలల్లో చదివే కల్పనగా ఊహతో అల్లినది కాదు. రామాయణము సత్యమూ, యదార్ధము అయిన కధను ఆధారంగా చేసుకొని వ్రాయబడినది.

(తెనాలిలో ''శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా'' ''శ్రీమద్రామాయణము - సైన్సు'' అన్న అంశంపై గురుదేవులు యిచ్చిన ప్రసంగము.)

అయితే ఈ యదార్థసత్యము నాలుగు విధములుగా చెప్పబడినది. (1) మొదటిది భౌతికమైన సత్యము. అంటే జగత్తులో నిజంగా జరిగిన ఈ 'చరిత్ర' - త్రేతాయుగంలో జరిగిన చారిత్రాత్మకమైన గాథయే ఈ రామాయణము. (2) రెండవది అపూర్వమైనది. రామాయణం పూర్వం జరగనటువంటిది. భూత భవిష్యద్వర్తమానములనే ఈమూడు కాలములకూ అతీతమైనది - ఆధ్యాత్మిక కాలంకుచెందేది అంటే ధ్యానంలో యోగులు దర్శించేకాలంలో జరిగేది. అనగా అతీతమైన కాలం ఏదైతే ఉందో, అందులో తెలుసుకొనునది ఆధ్యాత్మిక సత్యం; కాబట్టి అపూర్వమయిన ఇతిహాసం. (3) మూడవది. బయట జరిగే సృష్టి చరిత్రలో అవతారం వచ్చే దశలు ఏవి ఉన్నాయో, ఆ జీవకోటి పరిణామాన్ని గురించి వివరించేది. అందులో మత్స్య, కూర్మ వరాహాది అవతారాలు మానవజాతి చరిత్రలో వెట్లుగా జీవకోటి పరిణామానికి ఉదాహరణలుగా వర్ణించబడినాయి. ఈ ఒక్కొక్క దశ ఒక్కొక్క అవతారము - ఇలా పది అవతారములలో మానవజాతి చరిత్ర జీవకోటిలోనుంచి మత్స్యంగానూ, కూర్మంగానను పరిణామం చెందినట్లుగా చెప్పబడే దశల్లో - రామచంద్రమూర్తి అవతారగాథ పూర్ణమానవుడి యొక్క ఆవిర్భావం.

ధనస్సు రాశియొక్క ఆవిర్భావం జ్యోతిషశాస్త్రంలో సూక్ష్మముగా అందించబడినది. తొమ్మిదవ రాశియైన ధనస్సురాశిలో శ్రీరాముని జననం జరిగినది - అందువలన రాముడు విరిచింది ధనస్సు పరశురాముడివద్ద తీసుకుంది ధనస్సే, ఇంద్రుడు యిచ్చిన - ధనస్సుతో రావణసంహారం చేశాడు. ఈ విధంగా రాముడు ధనస్సుతోనే ధర్మసంస్థాపన చేశాడు. ప్రతి మానవుడి జన్మచరిత్ర గనుకచూస్తే (నవమం) తొమ్మిదవ స్థానం ధర్మస్థానం లేక తపఃస్థానం ఐఉన్నది.

రామాయణమునకు సంబంధించిన సైన్సు పరిశోధనలు గురించి చెప్పవుందు దీనికి పూర్వాంగంగా కొంత ఉపక్రమణిక చెప్పవలసియున్నది. ఏమిటీ ఉపక్రమణిక అంటే - ఈనాడు సైన్సు అనేదేమంటే పూర్వము ఉన్నది అంతా మూఢాచారమని, యిప్పుడు మనం కనుక్కున్నదంతా 'సైన్సు' అని వారి ఉద్దేశ్యం. పూర్వాచారం అంతా కేవలం మూర్ఖులు, అజ్ఞానులుయైన నమ్మిన ప్రాచీన విషయాలు అన్నీ ఇప్పుడు ఉన్న తెలివి సైన్సును మేధావులు మాత్రమే తార్కిక దృష్టితోటి దీన్ని విభాషించినది విజ్ఞానమయిన సైన్సుఅన్న అభిప్రాయం వీరికి ఉంది. దీనికి పూర్వాంగంగా పరిశీలించవలసిన అవసరం కొంతఉంది. ఏమిటి ఈ పరిశీలన?

యూరపులో - మతంకూ సైన్సుకూ విరోధం!

మానవజాతి చరిత్రలో, అందులోనూ, గత 2000 సంవత్సరాలు యూరపు చరిత్ర గనక చూస్తే, మతం సైన్సు ఈ రెండు ఒకదానికొకటి వ్యతిరేక మయిన శత్రువులుగా పరిణామం చెందివున్నాయి.

ఎందువల్లనంటే - చర్చిలో ఉన్న విప్లవం రోమన్ కాథలిక్ చర్చికి వ్యతిరేకంగా Reformation అనే విప్లవాత్మకమైన కొట్లాట ఇంగ్లండులో ప్రారంభమైంది. ఈ చర్చిలో వుండే ఫాదరీలకూ సైన్సులో విజ్ఞానులకూ శాస్త్రజ్ఞులకూ పెద్ద ఘర్షణజరిగి, బైబిలులో ఉన్న విషయాలను మూర్ఖంగా నమ్మటం కాకుండా యదార్థదృష్టితో తార్కికంగా ఈ ప్రపంచంలోని సత్యాలను గమనించాలనేదే యూరపులోని సైన్సు దృక్పథం. సైన్సు యొక్క ఆధునిక చరిత్ర పరిణామాన్ని గమనిస్తే బైబిలులో ఉన్న మత విషయాలకూ, సైన్సుకూ ఏర్పడిన ఘర్షణవల్లనే ఈ విపరీతమైన విద్వేషం యూరపులో

ఏర్పడింది. అందువల్ల యూరోపియను సైంటిస్టులకూ, మతానికీ ఇలా విబేధం ఏర్పడినది.

ఇంగ్లీషు చదువుకున్న వారిలో చాలామంది భారతీయ హిందూమతంకూడా మూఢవిశ్వాలమీద ఆధారపడి ఉందనుకుంటారు! ఈ సైన్సుకు మతానికి Conflict ఉన్న కారణం చేత విరోధం ఉపక్రమణిక చెప్పవలసివచ్చింది.

పాశ్చాత్యదేశాలతో మూఢ విశ్వాసములతో మతం ప్రారంభమైనది. ఎట్లా అంటే ఒక 'పవిత్ర గ్రంథం' ఒక 'ప్రవక్త' మతం మార్పిడి అనే తర్కంతో లొంగని దానిమీద ఆధారపడి – ఈ పుస్తకాన్ని మీరునమ్మితే పాపులయినా బాగుపడి స్వర్గానికి వెడతారు. అదేగనుక నమ్మకపోతే నరకానికి పోతారనే మూఢవిశ్వాసంపై శాస్త్రజ్ఞులు తిరుగుబాటుచేశారు. ఇది యూరప్‌లో జరిగింది. కేవలం ఇలా బైబులు వంటి ఒక గ్రంధాన్ని వ్యక్తి నమ్మినంత మాత్రాన్నే మనిషి ఉద్ధరింపబడతాడనే విషయమును తిరస్కరించి చేసిన ప్రతీకారమే సైన్సు పురోగమనానికి నాంది అయింది. ఇదీ యూరపు చరిత్ర చాటే సత్యం!

కాని మన భారతదేశ చరిత్రచూస్తే అది పూర్తిగా దీనికి వ్యతిరేకంగా జరిగింది! ఎందువల్లనంటే హిందూమతాన్ని యితర ప్రపంచ మతాలలో పోలిస్తే, విశిష్టంగా ప్రత్యేకత కనబడుతుంది. ఇది తెలియక చాలామంది హిందువులు ఇతర మతాలవలెనే విజ్ఞానమూ, సైన్సు. తర్కము అని వాదులాడుతుంటారు. వీటి బారి నుంచి మతాన్ని రక్షించుకోవాలనే భ్రాంతిలో పడతారు. అన్ని మతాలకు సత్యం ఒకటే. స్వయం వ్యక్తమై ప్రకాశించేదే సత్యం. ప్రతిమతమూ వాళ్లూ చెప్పేదే సత్యమని చెపుతారు.

హిందూమతానికీ, ఇతర మతాలకూ ముఖ్యంగా ఐదు అంశాలలో భేదాలున్నాయి. ఈ కారణంవల్లనే నేను Hinduism in the Space Age అని 1972లో వ్రాసిన సైన్సు గ్రంథంతో మొట్టమొదట Hinduism is Sientific? అన్న అధ్యాయంలో హిందూమతం విజ్ఞానమా అన్న అంశంమీద పరిశోధనచేస్తూ అందులో నాలుగు ముఖ్యమైన విషయాలను విపులీకరించాను. మతం యొక్క లక్షణాలు ఏమిటి? అవన్నీ హిందూమతంలో వున్నాయా? ఇప్పుడు ప్రపంచంలో ఉన్నఅన్ని యితర మతాలనుచూస్తే మాత్రం ఏదో ఒక ప్రవక్తతో ప్రారంభమైనట్లు తెలుస్తుంది. కానీ హిందూమతం ఏ ఒక్క ప్రవక్తతోనూ ప్రారంభం కాలేదు. ఒక వ్యక్తియొక్క జీవితం మీద ఆధారపడిన మతంకాదు యిది! రాముడు, కృష్ణుడు అవతారమూర్తులని పురాణములు ఘోషించినప్పటికీ - వారితో ఇది ప్రారంభం కాలేదు. అంతకుముందునించీ వుంది. హిందూమతంలో అందువల్ల ముఖ్యమైన తేడా ఏమిటంటే Hinduism is not a Prophet made Religion తక్కిన మతాలన్నీ కూడా ఒక పవిత్ర గ్రంథంమీద (క్రొత్తనిబంధన, పాత నిబంధన బైబిలు, ఖురానులా) ఆధారపడి వచ్చినవే. కాని హిందూమతానికి ఒక గ్రంథమన్న ఆధారమేమీ లేదు. వేదములు, ఉపనిషత్తులు, పురాణాలు ఉన్నాయి - కాని అవి విజ్ఞానదాయకములైన సాహిత్యమే తప్ప ఏ ఒక్క గ్రంథాన్ని ప్రమాణంగా తీసుకొని - దాన్ని నమ్మితే పైకి వస్తారనే మూల సిద్ధాంతం ఇతర మతాలకు ఉన్నట్టి మూలగ్రంథం కానీ లేదు.

నాలుగవ విశేషము, యితర మతాలలో మతం మార్పిడి ఉన్నది క్రైస్తవమతంలోగానీ, ఇస్లాంమతంలోగానీ, బౌద్ధమతంలోగాని యితర

మతాలలోంచి వారిమతంలోకి మారాలంటే - చేర్చుకుంటారు. మన హిందూశాస్త్రాలలో ఎక్కడచూసినా - చేర్చుకోవటానికి నిబంధనలుగాని, కర్మకాండగాని నిర్బంధించిలేదు. ఎందుచేతనంటే ఈ 'మతంలో చేరడం'గాని, యిందులో నుంచి 'బైటకు పోవడంగాని' పూర్వం ఎవరూ ఊహించలేదు. అసలు సాధ్యంకాదు, దేవుడొక్కడే - మాత్రంమార్గములు వేనవేలు అనే సత్యాన్ని అధారంగా కలిగినది - ఇది మతంకాదు. ఇదేగాక ఈ హిందూమతానికి అధారమైన సాహిత్యంలోకూడా 'ఈ గ్రంథాన్ని నమ్మనివారు నరకానికి వెళతారు. ఇతర మతస్థులందరూ నశిస్తారు. దేవుడిని నమ్మితేనే మోక్షం పొందుతారు' అనే ఘోష ఎక్కడా కనబడదు! ఇవి సామాన్య మతాలకు ఉండే నాలుగు లక్షణాలు. హిందూమతంలో ఈ నాలుగు లక్షణాలూ - కనిపించక పోవడంచేత ఇతర మతాలవలె ఇది ఒక మోజుకాదు - ఒక గ్రుడ్డి నమ్మకముమీద అధారపడినది కాదు. అదృషితో చూస్తే అసలిది మతం నిజంకాదు! అయితే చాలామంది సైన్సు అనగా 'నాస్తికత్వం' అని భ్రమపడతారు. అదికూడా కాదు. (మంది సైన్సు అనగానే నాస్తికత్వం కాదు) హిందూమతంలో విశిష్ట స్థానం ఏమిటిఅని అలోచిస్తే - ఇది ఒక వ్యక్తితో ప్రారంభం కాలేదు.

ఫలానా తేదీలో ఈ మతం పుట్టింది అన్నమాట హిందూమతము చదివిన ఎవ్వరూ కనుక్కోలేక పోయారు. వేదములో తేదీలు యిచ్చారు. ఏఒక్కరూ వేదకాలం ఇదమిత్థమని చెప్పలేక పోయారు. అలాగే రామునికి కూడా వేదమంత్రాలతోనే రాజ్యం యిచ్చారు. ఎక్కడ ఏ అవతారం తీసుకుని లక్షల సంవత్సరాలు వెనకకువెళ్ళి - గణితం చేసినా అక్కడ మళ్ళీ వేదమంత్రాలు కనబడుతునే వున్నాయి.

అంటే ఈ మతం - ఒకవ్యక్తి, ఒకగ్రంథం, ఒక నమ్మకం మీద ఆధారపడినది కాదు, వ్యక్తి నమ్మకంమీద ఆధారపడిన మతంకాదు. అందువల్లనే గత 30 సంవత్సరాలలో పాశ్చాత్యదేశాలలో హిందూమతంపై పరిశోధనలు ఎక్కువ చేశారు.

ఒక గ్రంథం, ప్రవక్త ఈ జీవితంలో అన్ని అవసరములకు సమాధానం ఈయక పోవడంవల్ల 2000 సంవత్సరాల నుంచి వారి మతంలోవారు విసుగెత్తి పోయారు. అందువల్లనే, వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు నేర్పమని యూరప్‌నుండి విద్యార్థులు వారి స్వంతఖర్చుతో వచ్చి ఒక సంవత్సరము ఉంటాము. యోగము, వేదములుగాని మనశ్శాంతి నిచ్చే విద్యలు ఏవైనా నేర్పమని వస్తున్నారు. అంటే జ్ఞానంకోసం వాళ్ళలోనూ అకలి కలిగినది! భౌతికమైన ఆనందంతో తృప్తి పొందలేకపోయారు వారు. ఈ డబ్బుఇచ్చే సుఖం ఏమిటో, సైన్సువల్లా, యంత్రాలవల్లా యుద్ధాలవల్లా, వచ్చే లాభాలు ఏమిటో రెండు ప్రపంచయుద్ధాలతోనూ వారికి పూర్తిగా తెలిసింది. ప్రశాంతత కోసం మేడలను విడిచిపెట్టి గుడిసెల్లో, పర్ణశాలలో వుంటామని వారు ఆశ్రమాలలోకి వస్తున్నారు. ఇందుకే!

ఇది వరకు 1978 లో సంక్రాంతికి జరిగే 5 రోజుల శ్రీమన్నారాయణ యజ్ఞం చూడటానికి జనీవా (Geneva) నుంచి 10 మంది పాశ్చాత్యులు వచ్చారు. క్రింద మాతోపాటు నేలమీద కూర్చుని మాతో భోజనంచేసి పరమానందపడిపోయారు. పిల్లవాడికి, పుట్టినపుడు ఎంత స్వేచ్ఛగా ఉంటాడో అంత స్వేచ్ఛగా ఉండేమతం యిదే!

దీన్ని బట్టి ఏమితెలుస్తుందంటే ఈనాటి మానవుడు కేవలం డబ్బుతోనూ, భౌతిక సుఖాలతోను, యాంత్రికమయిన సుఖాలతో సంతృప్తి పడతాడు. ఆత్మశాంతిని సత్యంకోసం మానవజాతి అన్వేషిస్తున్నది.

ఈ ఆత్మశాంతియే పునాదిగా కలిగిన సనాతన ధర్మం మన మతానికి మూలస్థానం. కాబట్టి మూఢాచారంమీద ఆధారపడినదికాదు. అలా అనుకునే వాళ్ళంతా యూరప్‌వారు తయారుచేసిన చరిత్రచదివి, ఆ విషయాలు ఎక్కడ చెప్పినందువల్ల వచ్చేది - అజ్ఞానమేకాని హిందూమతం కాదు. హిందూమతం సైన్సు వంటిది - సైన్సుకాదు!

సైన్సుకు ఉన్నలక్షణాలు సూక్ష్మంగా వివరిస్తాను. ప్రత్యక్ష ప్రమాణం కలిగినది! అంటె బయటకు కనపడే కొన్ని కొలతల ప్రమాణములతో, నిర్ధిష్టమైన అంశాలలో కొంతవరకు దానికి కావలసిన ప్రయోగం చేయగలిగితే దీనిని వెరిఫై (Verify) చేయవచ్చు. అయితే సైన్సులో కంటికి కనిపించనివి అనేకం ఉన్నాయి. ఈ కంటికి కనిపించనివి కూడా - మూఢవిశ్వాసం అనేవారు ఉన్నాయి. అయితే ''సోవియట్ రష్యాలో ఆధ్యాత్మి పరిశోధనలు'' అన్న నా గ్రంధములో దీనిగురించి ఇంకా వివరించాను. అందులో అనేక విషయాలు - హిందూమతంలో మూఢాచారములుగా, మూఢవిశ్వాసాలుగా భావించే అంశాలు - ఈనాడు సైన్సును ఆధారంగా చేసుకొని రష్యన్‌లు ఋజువు చేశారు. రష్యాలో మానవుడి అంతరాత్మ ఉన్నదంటె వాళ్లు నమ్మేవారు కాదు. కంటికి కనిపించని విషయాలు నమ్మమంటారు. అది సైన్సు అనేది కాబట్టి దీన్నివారు వేదం, తర్కం హేతువాదంతోను పోట్లాడుకోకుండా వెరిఫికేషను చేశారు. సైన్సు తర్కంకాదు. ఇది ఒక విషయం నిజమా కాదా అని ఇద్దరు వ్యక్తులు వాదించుకుంటె తేలేది గాదు.

దాన్ని లేబరేటరీలో పరిశోధనచేసి, నిజమేమిటి? అనే దృష్టితో రష్యావాళ్ళు కిర్లియన్ ఫోటోగ్రఫీ (Kirlian Photography) ద్వారా

మానవుడికి బయటకు కనిపించే ఈ స్థూలశరీరం కాకుండా లోపల 'అంతర్యామిగా' తేజోమయంగా ఉండే 'ప్లాస్మా శరీరం' (Plasma Body) ఉందని నిరూపించారు. ఈ ప్లాస్మా శరీరం పదార్థంమీద, అయస్కాంత శక్తిపై ఆధారపడింది కాదు - మనం అనుకునే ఏ సైన్సుతో ఆధారపడింది కాదు. ఒక నూతనమైనటువంటి శక్తితో తయారైనది అంతరాత్మ.

ఈ అంతరాత్మ ఉందని రష్యాలో బుజువు చెయ్యటమే కలియుగాంతానికి మొదటి మెట్టు! ఆత్మయందు అవిశ్వాసం: పదార్థమునందు విశ్వాసం, జ్ఞానం నందు లక్ష్యం లేకపోవడం: డబ్బునందు, అధికారమందు విశ్వాసం కల్గిండటం విజ్ఞానం అన్నా ధర్మము అన్నా ఆ విశ్వాసం కల్గిఉండటం ఈ లక్షణాలే కలియుగానికి ఆయువుపట్టు. ఇది మొదటి మెట్టుయొక్క స్వభావం.

భాగవతంలోను, పురాణాలలోనూ మహర్షులు ఏంచెప్పారంటె 'అధర్మో వర్థతే తత్ర నతుధర్మః ప్రవర్తతే' - అని ఈ కలియుగంలో అధర్మం రోజురోజుకూ వృద్ధి అవుతుంది. ధర్మం అభివృద్ధి అవుతుంది అంటె అన్యాయాలకున్న విలువ - న్యాయానికి ఉండదు. సమాజంలో ధర్మంగా పోయేవాడికి అన్నీ వ్యతిరేకంగాను, అన్యాయంగా పోవాలని చూస్తే సపోర్టు లభిస్తాయి. ఇది కాలం యొక్క లక్షణం. భగవంతుడు సత్యం, న్యాయం, ధర్మం అహింస - ఇలా వేదాల్లో ఏవైతే విశేషంగా ఉన్నాయో వాటన్నిటికి వ్యతిరేకత - ఈ కలియుగం రెండవ లక్షణం మూడవది మానవుని శరీరమే సత్యము ఆత్మమిథ్య అనేటువంటి భౌతికవాదము.

'ఆత్మసత్యం జగన్మిధ్య' అని శంకరా చార్యులవారు చెప్పారు.

శంకర అంటె అనుమానంగా అని అర్థం - ఆత్మ ఉన్నదో లేదో నన్న శంకర. అందువల్ల ఈ శంకను నివృత్తి చేసుకోవడం కోసం రష్యావాళ్లు ప్రత్యక్ష ప్రమాణం సైన్సు ఆధారంగా ప్లాస్మా శరీరం లోపల వుందని నిరూపించారు. జ్యోతిషం మూఢనమ్మకం అని మొత్తుకొనేవారు, ఇప్పటికీ 2 5 ఏళ్ళనుంచీ పత్రికల్లో వ్రాస్తూనే వున్నారు.

రష్యాలో జ్యోతిషం, కంప్యూటర్‌తో గ్రహఫలితాలను ఆధారం చేసుకొని జన్మలను కంట్రోలు చేస్తున్నారు. ఇది సోవియట్ రష్యాలో ప్రచురితం అయ్యే ప్రావ్‌డా (Pravada) అనే పత్రికలో యిచ్చి వున్నాను. విశదంగా దీనికి అనుబంధంగా రెండవ వాల్యూమ్ కమూనిష్టు దేశాల్లో ఆధ్యాత్మిక పరిశోధన తెలియజెయ్యడానికి రెండవ గ్రంథం పబ్లిష్ చేస్తున్నాము. వీటివల్ల హిందూవంతంలో నిన్నవెఌన్నటి వరకు యఌరప్‌వాళ్ళ మూఢవిశ్వాసాలనుకునే అంశాలకు కూడా సైంటిఫిక్‌గా దానికి ఆధారం దొరుకుతుంది. దీనివల్ల అకస్మాత్తుగా యూరపులో గొప్ప సంక్షోభం బయలుదేరింది. అంటే ఇంతకాలంగా మనం నమ్మినటువంటి మతం So called Science, is not Materialism కూడా సైన్సు కాదు అని పునాదులతో సహ కూలిపోయే పరిస్థితి వచ్చింది. కంటికి కనిపించే పదార్థన్ని మాత్రమే నమ్ముతాం అంటె పదార్థం అయితే చేతితో ముట్టుకుంటె దొరుకుతుంది. ఈ పదార్థం అణువులమీద అణువులు పరమాణువుల మీదా, ఆధారపడి ఉన్నాయి. పరమాణులోపల కంటికి కనుపించని శక్తి తరంగాలున్నాయి. ఈ శక్తి ఎలక్ట్రాన్లను కల్గిఉన్నది. అక్కడివరకూ వెళ్ళీ పదార్థం పట్టుకుందామని చూస్తే - అంతామాయ ఈ పదార్ధమనేది చాలా సత్యమని ప్రారంభిస్తే సైన్సు ఈ పదార్థానికి అడుగున ఉన్నది.

మాయయే ఇది మనకు ఉపనిషత్తులో బ్రహ్మ పదార్థం వెనుక చెప్పిన శక్తి ఏదైతే ఉందో Material world అని చెప్పడానికి శక్తి మన మేథస్సు, బ్రహ్మ అని చెప్పబడింది. సంస్కృతంలో అది Universal world stuff. Universe in not a matter. It is beyond matter. It is unreal but it is also not real అంటె యిది సత్యంకాదు అసత్యంకాదు. ఈ రెండు సైన్సు మాటలూ చదివితే ఋగ్వేదంలో ప్రాచీనమైన సూత్రం ఒకటి ఉన్నది. 'నసదాసీన్నో సదాసిత్' ఈ సృష్టినంతా ధ్యానంచేసి సృష్టి ప్రారంభంలో ఉన్నాడని చెప్పడానికి నసదాసీత్ - అంటె (+, -) లేదు. తమసాగూఢమగ్రే అంటె లైటువేస్తె చీకటి వెలుగుతుంది. అంటె యిది దట్టం భౌతికమైన చీకటయితేనే లైటు వేస్తే వెల్గుతుంది. మనస్సులో వెల్గనటువంటిది మానసికమైన చీకటి When the mind cannot function. It is Mental darkness. మన మనస్సు పనిచెయ్యడానికి కరెంట్ ఎట్లా అవసరమో లైటు పనిచెయ్యడానికి ఎలక్ట్రిసిటీ అట్లా అవసరం. 'విశ్వమేథస్సు' ఉంటేనే మనస్సు బుద్ధి బ్యాటరీలాగ పనిచేస్తుంది. ఈ కరెంటుపోతే బుద్ధిపనిచెయ్యదు. ఇప్పుడు సైన్సు వాళ్లు కూడUniversal Mental waves ఉన్నాయని కనుక్కొన్నారు. సెవరీ ఓరియార్టీ అనే ఫ్రెంచి సైంటిస్టు 19వ శతాబ్దం చివరిలో The thought machineను కనిపెట్టాడు. ఎవరైనా వెళ్ళి ఏకాగ్రతగా కొన్ని ఆలోచనలు ఈ మిషనుమీద గనుకచూస్తే దాన్ని రికార్డుచేసి రీడింగు ఇస్తుంది. ఎవరి ఆలోచనకు ఎంత బలంవుందో ఆరీడింగును బట్టి తెలుసుకోవచ్చు. ఆ ఆలోచనల వెనకాలవున్న పవర్ కరెంటువంటి శక్తి అని సైన్సుకు కావలసిన రూల్సు చూపించారు మనవాళ్లు.

అంటె పదార్థం వెనకాల మనస్సు, తర్వాత చైతన్యం ఉన్నదని వేదంలో ఇవ్వబడింది. ఈ కిర్లియను సైన్సు ప్రూఫ్‌ను ఆధారం చేసుకునే భారతీయ

విజ్ఞానం అంతాకూడా సైన్సుమీద ఆధారపడిన విజ్ఞానం. ఇది ఒక ప్రత్యక్షవిజ్ఞానం. విశ్వాసం. అందువల్లనే Hinduism is not a mere Religion. Not a dogma. It is a way of thinking and a way of understanding. ఈ విధంగా నిరూపించిన కారణం ఏమంటె సైన్సు గురించి నిర్దిష్టముగా, క్రమబద్ధముగా తెలుసుకోవచ్చు. దీనికి ప్రాచీనులు ''శాస్త్రం'' అని పేరు పెట్టారు.

స్పష్టంగా శాసించి అనుమానం లేకుండా చెప్పేదానిని 'శాస్త్రం' అంటారు. 'అణూనాం కర్మ అదృష్ట కారితం' ఈ సృష్టి అంతాగూడా కంటికి కనుపించని అణువులయొక్క సముదాయమే! ఈ విషయంలో ఎట్టి doubt, Conflict అనుమానం లేదు. దీన్ని గురించి చెప్పే ఒక్కొక్క సూత్రం ఒక శాస్త్రం. వేదంలో చెప్పిన సైన్సు విజ్ఞానమే. సైంటిఫిక్ విజ్ఞానము.

సైన్సుకు అందని విజ్ఞానం కూడా ఉన్నది కాబట్టి అది సైన్సుకంటే ఎక్కువ. కారణమేమంటే ఈ నాటి సైన్సుకు మూలం అయిన సూత్రాల్లో భారతీయ విజ్ఞానానికి తీవ్రమైన వ్యతిరేకత ఉంది. Conflict ఉన్న అన్ని విషయాల్లో సైన్సు అబద్ధం అని ఋజువయింది. మనలో ఉన్న ఈ బాహ్యవిజ్ఞానం - సైంటిఫిక్ రీసెర్చ్‌వల్లనే యిది తెలిసింది. మన హిందువులు చెప్పినటు వంటి తర్కంకాదిది. యూరపులో జరిగే సైన్సు పరిశోధనల్లో నిన్న మొన్నటి వరకు జరిగిన సైన్సూ - సైన్సూ మూల పరిశోధనలే తప్పు అని రుజువుకావటంతో - నిజమైంది. వేదవిజ్ఞానమే అని తేలింది ఇదే - తత్వము హిందూమతం; వేదాల్లో, చెప్పబడింది.

మానవజాతికి ఈ ఆర్ష విజ్ఞానం ఎట్లావచ్చిందీ అర్ధంకావడం లేదు. ఇది ఒక క్రమబద్ధమైన శాస్త్రీయ విజ్ఞానం అందువల్లనే ప్రాచీన విజ్ఞాన

(Ancient Wisdom) గ్రంథాలను వేదములని పేరుపెట్టారు. వేదములో 'విద్' అనగా తెలుసుకొనుట అని అర్థం. మనసులో తెలుసుకొన్న సత్యాన్ని ఋతం అన్నారు. సత్యం ఋతం బ్రహ్మం ఇందులో సత్యమునకు ఆధారమైనటువంటిది, ఋతం. సత్యం అంటే మనసులో గోచరించే మానసిక సత్యం Mental truth . ఈ ఒక్కదాంతోనే సరిపోదు.

దానివెనక ఋతం అని ఇంకొకటివుంది. ఈ రెండింటికి ఉన్న తేడా ఏమిటో ఒక ఉదాహరణద్వారా వివరిస్తారు. మన ఎదురుగా ఒకమైకును చూస్తున్నాం. అంటే అది ఒకసత్యం. ఈ ఎదురుగుండా వున్న వస్తువును చూడటం - దీనికి వేదాల్లో ఏం చెప్పారంటే కనబడుతోంది మైకుకాదు Mental truth - దానియొక్క ప్రతిబింబం. ఎందుకంటె కళ్లు మూసుకుంటె మైకు ప్రతిబింబం మనస్సులోలేదు కాబట్టి ఎదురుగా ఉన్నది, మైక్ యొక్క పిక్చర్ అని. ఈ సిద్ధాంతాన్ని కొంచెం పొడిగించి వాళ్ళేమి చెప్పారంటె మనం చూస్తున్నది ప్రపంచాన్ని కాదు.

ప్రపంచంయొక్క మానసిక ప్రతిబింబాన్ని జరిగిపోయిన సినిమా ఫిల్ముకనుక వేస్తే ఆ పాత్రలు చచ్చిపోయినా మనం సినిమాలోచూస్తున్నట్లె ఈ ప్రపంచముయొక్క మానసిక ప్రతిబింబాన్ని చూస్తున్నాము. నిజమైన సత్యం - మన మనస్సు వెనక్కు వెడితే ఈ పదార్థం - దాని అడుగున ఉంది. ఒక బిల్డింగు అడుగున తవ్వుకుంటూ వెళ్తే సిమెంటు పడగొడితే స్టీలు ఎట్లావుంటుందో శరీరానికి ఉన్నమాంసం కోసుకుంటూ వెళ్తే లోపల ఎముకలు ఎట్లా ఉంటాయో, ఈ కనబడే బౌతిక ప్రపంచంయొక్క మానసికసత్యం వెనకాలకనబడే - ఋతం అనేటువంటి యదార్థ సత్యం - అట్లా వుంటుంది.

ఇదే, సైన్సుకు మన వేదశాస్త్రానికి తేడా! అయితే ఈరెండింటికి మాటల్లోనేగాక ఫలితంలోనూ తేడావుంది. ఈ మానసిక సత్యం జగత్తులో – మనసులో కనబడే ఈ ప్రతిబింబాల గురించి మాత్రమే చెబుతుంది. దీని గురించి అర్థం చేసుకోవడం మానసిక సత్యం అవుతుంది తప్ప దాని వెనకాలవున్న సత్యందాకా వెళ్ళదు. అది కేవలం బుద్ధితోనే వెడుతుంది.

కాని ఋతం దాకా వెళ్ళాలంటె మానసిక తర్కం సరిపోదు. దీనికి ఏకాగ్రమైన మనస్సు అవసరము. సమాధిస్థితి గురించి ఆలోచించే తాను – తన గురించి ఆలోచించుకోగల్గాలి. కంటితో అన్ని వస్తువులు చూడలేము. 'ఏసధీరా పరిపశ్యంతి సర్వం' – ధీరులైన మహర్షులు ఈ జీవుని పరిపశ్యంతి అన్నారు – అంటె చూడటమనే క్రియకళ్ళతో చేస్తున్నాము – ఏది మన కళ్ళద్వారా చూస్తోందో దాన్ని మళ్ళీ చూడటం అనేది – మనచేత మాట్లాడబడేట్లు చేసేది. కనబడేట్టుచేసేది పనిచేయించేటట్లు చేసేది అది – పరిపశ్యంతి.

అంటే మనచేత ఏది చూడబడేటట్లు చేస్తోందో దాన్ని చూడాలి, వినేదాన్ని వినాలి. స్పర్శజ్ఞానం ఎక్కడ నుండి కల్గుతోందో దాన్ని పట్టుకోవాలి – అప్పుడు దేనివల్ల మనకు అనుభవం అవగత మవుతున్నదో, పంచేంద్రియముల ద్వారా ఆ అనుభవాల సెంటర్‌ని పట్టుకోవాలి! అంటే ఇంద్రియాలన్ని కిటికీలనుకుంటే ఈ లోపల గర్భస్థుడైన యజమాని యొక్క మూలసత్యం. ఈ జగత్తును కనబడేట్లు చేస్తోందో దాన్ని అసలు ఆత్మద్వారా చూడాలి. అది 'పరిపశ్యంతి' – అంటే అప్పుడు అది ఋతం అవుతుంది సత్యానికి.

"ఋతం సత్యం పరం బ్రహ్మ"

ఇది ఋతం సత్యముకంటె పరమైనది. ఋతమైనది పరబ్రహ్మ. దేన్ని అయితే పరమాత్మ అని చెబుతున్నామో దాన్ని మన అనుభవంతో కాస్త ఎక్కువ శక్తి దగ్గరకు వెళ్ళి ముట్టుకుంటే, చెయ్యి పెడితే చెయ్యిరాదు. మాటరాదు. అందువల్ల దూరంగా వెళ్ళి అదిగో కరెంటు అని చూసిరావలసిందే. అక్కడికి పోతే 'యద్గత్వాననివర్తంతే తద్ధామ పరమం మమ' (15-6 శ్లో) అని భగవద్గీతలో చెప్పినట్లు ఎక్కడికిపోతే తిరిగిరారో అది భగవంతుని స్థానం. అత్యంత ఎక్కువ ఓల్టేజివద్దకు వెళ్ళి చెయ్యి పెడితే మళ్ళీ వీడు తిరిగిరాడు. దూరంగా ఉండి 'అదిగో కరెంట్' అని నమస్కారం పెడితేనే వుంటాడు. అందువల్ల తక్కిన శాస్త్రవిషయాలన్నీ ఈ చూసివచ్చినటువంటి వాటి గురించే చెప్పేవి, అంటే Secondary Evidence Mental Truth గాని objective truth కాదు ఋతం. ఇది కావాలంటే సాధనచేయాలి. బ్రహ్మనిష్ఠులు కావాలి. మనస్సుకంటే పైకివెళ్లి సర్వాన్నీ చూసేదేముందో దాన్నిచూడాలి. ఆ చూడడం అనుభవంతో తెలుస్తుంది. పంచదార ఇదుగో అని చూడటంకాదు. తాను పంచదారై తెలియాలి. లోపల తాను అంతర్గతుడై తనను తాను తెలుసుకోవాలి. ఈ కనిపించే ప్రపంచజ్ఞానము అంతా బహిర్జ్ఞానం. బయట వుండి తెలుసుకుంటాం. నీళ్ళలో పంచదారవేస్తే కరిగినట్లుగా: బ్రహ్మజ్ఞానము అనే జగత్తును తనలో కరిగించుకొని జగత్తు - ఇటువంటిదని తెలుసుకోవాలి.'

ఈ పరిపూర్ణమైనది ఋతమైన జ్ఞానం, దానికి ఈ పుస్తకానికి సైన్సుకు, తర్కానికి వున్న తేడా ఏమంటే తర్కం దాన్ని వర్ణించగలదు. కానీ సృష్టించలేదు. ఆరోగ్యమనగా - డాక్టరు కాగితంమీద రాసిస్తారు. తప్ప డాక్టరుగాని, మందుగాని ఆరోగ్యన్ని సృష్టించలేదు. ఈ మందువేసుకుంటే

ఆరోగ్యం రావచ్చును. రాకపోవచ్చు. కాని 'ఇది ఆరోగ్యం' అని సీసాలో పెట్టి చూపెట్టలేదు. మరి సైన్సు ప్రకారము ఆరోగ్య నిరూపణ చెయ్యలేదు కాబట్టి - ఆరోగ్యంలేదు. అసత్యం మేం నమ్మం. అంటామా? ఆలోచనలే అసత్యం.

మనసు కనబడదుకాబట్టి ప్రాణంకూడా కనబడదు. ఇందులో ఏదైతే లానై ఉందో అది తనకు ఎప్పుడు కనబడదు. చెరువులో చేపలు తిరిగేటప్పుడు - అవి ఈదుతుంటాయి. అందులోనే పుడతాయి. మరణిస్తాయి. కానీ చేపకు - చెరువు కనబడుతుందా! యోగవాసిష్టంలో ఇలా చెప్పబడింది. ఈ జగత్తుకు కారణమైన బ్రహ్మ ఎందుకుకనబడడంటే అష్టావక్రుడు చెప్పాడు, నీలోపల బయట చెరువులో చేపకు లాగా వ్యాపించి ఉన్న వస్తువునే నీవు దానిలో - ఉండటంవల్ల చూడటం సాధ్యంకాదు. మనకుగాలి, ఆకాశం కనబడకుండా ఉన్నట్లే మనలో ఒకఖాళీ ప్రదేశము ఉంది. సృష్టి, స్థితి, లయం ఈ మూడు పరిస్థితులయందు ఈ ఖాళీస్థలం అక్కడే వుంది. ఇది జగత్తు ఉన్నప్పుడు కూడా ఆక్రమించబడుతోంది. ఈ వస్తువులు నశించాక కూడా ఆ వస్తువు అట్లానే ఉంటుంది. ఈ త్రికాలములచేత (Present, Past, Feature) లోను నాశనం అవకుండా ఉండేటటువంటిది శాస్త్రీయ పరబ్రహ్మ సత్యం. ఇది సైన్సుకు అతీతమైన విజ్ఞానం.

బ్రహ్మసూత్రములచేత, సూత్రభాష్యం చేత గురువు దగ్గర పద్ధతిగా బుద్ధిని క్రమమార్గంలోపెట్టి నేర్చుకొని, ఏకాగ్రతవల్ల బ్రహ్మచర్యం వల్ల పవిత్రతవల్ల దీన్ని గ్రహించటం ఋషుల నిర్దేశ్యం ఈ విజ్ఞానము ఎంత పవిత్రమైన దంటే అసత్యానికి అలవాటైనవాడు సత్యాన్ని గ్రహించలేడు.

ఇంద్రియసుఖాలకు అలవాటుపడ్డవాడు యోగనిష్ఠకు వెళ్ళలేడు. ఈ ఇంద్రియాలన్నీ మనస్సు కంట్రోలు చెయ్యడంమీద ఆధారపడి వుంటాయి. త్రాగుతూ క్రిమినల్‌గా BSc డిగ్రీ పాసవ్వచ్చు దొంగతనంగా M.Sc కాపీ కొట్టి పాసవ్వచ్చు. చెడువ్యక్తిగా ఉంటూ భౌతిక జ్ఞానము సంపాదించవచ్చు కాని - పవిత్రంగా ఉండకుండా ఈ దైవిక ధ్యానాన్ని పొందడం సాధ్యంకాదు. అంటె ఏ విషమైనా దైవికంగా వెళ్ళాలంటె ఏకాగ్రత, పవిత్రత కావాలి! సైంటిఫిక్‌గా చెప్పాలంటె ఏకాగ్రత లేకుండా ఈ సత్యం అర్థంకాదు.

ఈ ఏకాగ్రత మనసు నిలపడం అనేది 5 నిమిషాలు ప్రాక్టిస్‌చేస్తే తెలుస్తుంది. ''వాయుయోరివ సుదుష్కరం'' కృష్ణుడు గీతోపదేశంలో ధ్యానం చేయడంవల్ల తరించవచ్చని 5 నిమిషాల్లో యోగాభ్యాసం అంటే అర్జునునికి వివరించాడు. కానీ మనస్సు సాధారణంగా వినదు. ఎప్పుడేది చేస్తే దానికి వ్యతిరేకం చేయడమే మనస్సుయొక్క లక్షణం. దీనిని బంధించడానికి యిచ్చే క్రమశిక్షణే యోగశాస్త్రం.

దీనికి యమనియమాలు పాటించేవాడి దగ్గర శిక్షణపొందాలి. విద్య రావాలంటె పూర్వం ఎప్పుడు సర్టిఫికెట్‌లు లేవు. ఆశ్రమంలో విద్యరావటం రాకపోతే అంతే. 3 సార్లు చెప్పిన తర్వాత ఒక మంత్రం తిరిగి చెప్పాలి! విద్యరాకపోతే వీడు వెళ్ళి వడ్రంగిగానో, యింక దేనిగానో పొట్టపోసుకోవచ్చు గానీ Higher Knowledge విద్యకు యిక వీడు పనికీరాడని అర్థము, అంటె బుద్ధిపదును అయితేనే నాలెడ్జి దొరుకుతుంది. నాలెడ్జి రాకుండా మోడరేషన్ వేసి పాస్‌చేసే కొశ్చన్ లేనేలేదు. అంటె సత్యం అర్థమవటం అవకపోవటం ఉంటుంది తప్ప మధ్యమార్గంలేదు. పూర్వం విజ్ఞానాన్ని మనస్థితికి తగ్గించుకోవటం గాదు. - విజ్ఞానం లెవెల్‌కు మనిషి ఎదగాలి.

మొక్కకు కలుపు తీసెయ్యటం మన ప్రాచీనుల సిద్ధాంతం. ఎరువువేసి Cultivate చేయాలి. అడ్డమైన కొమ్మలు తీసెయ్యాలంటే దురభ్యాసాలు మానెయ్యాలి. Weak points తీసేసి, వ్యవసాయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో అంత జాగ్రత్త తీసుకుంటేనే మానవజాతికి నిజసంస్కృతి వస్తుంది. లేకపోతే వ్యవసాయమే చేస్తుంది. కల్చర్‌కాదు, అది - అగ్రికల్చరే.

ఇది ప్రాచీన విజ్ఞానంయొక్క సూక్ష్మ స్వరూపం. కాబట్టి దీనికి సైన్సుకూ, పూర్తి తేడా ఉంటుంది. ప్రాచీన విజ్ఞానం అంటే తెలియదు కాబట్టి ఐన్‌స్టయిన్ ఆఖరిదశలో వ్రాసిన పుస్తకాలు చూసినట్లయితే - విశ్వవిజ్ఞానం భారతీయ విజ్ఞానం. మతం కాదని, విశ్వవ్యాప్తమైన జ్ఞానం అని. దాని స్వభావం పూర్తిగా Unified Field Theory of Relativity అని వ్రాశాడు. గణితం వల్ల ఎన్ని define చేసినా ఈ ప్రపంచం వెనకాల ఉన్న మూలసత్యం అందకుండా తప్పించుకొంటోంది అన్నాడు. అంటె ఏ పరికరంతో కొలవాలని చూస్తే ఆ పరికరాల పదార్థంలోనే అది వుంది. మైక్రోస్కోప్‌తో చూద్దామంటె మైక్రోస్కోపులో ఉండే అణువులు అందులోను ఉన్నాయి. దేనితో మనం విశ్వాన్ని కొలవాలో ఆపరికరాలు లేవని ఆశ్చర్యపోయాడు. విశ్వమనస్సుతోనే దాన్ని గ్రహించాలి.

అందువల్ల The fundamental worldstuff defines all definitions అంటే అన్ని విధాలా నిర్వచనానికి అందనిది. ఐన్‌స్టయిన్ వ్రాసిన సైన్సంతా కూర్చి ఇలా అన్నాడు. It defies all definitions యతో వాచోనివర్తంతె అప్రావ్యమసా సహ ఎక్కడికి వెళ్ళి వాక్కులు define చేయ్యలేక తిరిగొస్తున్నాయెా మనసుతో సహా అంతకంటే క్రిందవరకే బుద్ధి పనిచేస్తుంది. ఆపైన బుద్ధి కూడా లయమై పోతుంది. ఎక్కడ మనస్సు

అర్థం చేసుకోలేక క్రిందకు వస్తుందో అది highest level సైన్సుగా చెప్పబడుతుంది. అక్కడినుంచి ప్రారంభం అయింది. వేదం అయితే ఈ వేదాలను పూజించినంత మాత్రాన సరిపోదు. అట్లాఉండటం మూలానే ఈ మధ్యయుగంలో పతనం ప్రారంభమైంది. ప్రత్యక్షజ్ఞానం, నిర్దుష్టమైన క్రమశిక్షణ గురువు దగ్గర నేర్చుకోవటం వల్లనే వాక్కు; తర్కంవల్ల ఒక్కొక్క మతాన్ని అవలంభించడం సరిపోతోంది. ఈ స్థితిలో బ్రహ్మ సైన్సు, బ్రాహ్మ విద్యలన్నీ నశించిపోయి క్షుద్రవిద్యలు పైకి వచ్చాయి. బ్రహ్మవిద్యకు Self Perfection కావాలి. ఇది రామాయణంలో రాముడికి వశిష్ఠుడు చెప్పిన విద్య. ఇప్పటికీ యోగ వాశిష్టంలో దాని యొక్క మూలం మనకుదొరుకుతుంది. అందువల్ల రామాయణంలో దొరికేది సైన్సులోకెల్లా ఉత్తమమైన సైన్సు. అందువల్లనే దీనిని అన్నారు. ఇది బ్రహ్మవిద్య. God అనడం కూడా తప్పు. ఇతర మతాలు God అనే వ్యక్తి ఒక ఆకారం ధరించిన మూర్తిగా ప్రపంచాన్ని నిర్మాణం చేసి బయటకు కనబడే మనస్సుకు అందేది ఒక వ్యక్తిగా కనబడుతాడు. హిందూమతంలో చెప్పిన God మనకు అట్లా కనబడడు. దీనికి యదార్థంగా జరిగిన ఒక ఉదాహరణ వివరిస్తాను.

అమెరికానుంచి ఇర్వై మంది స్కూలు వాలంటీర్లు వచ్చి హిందూమతం గురించిన పుస్తకాలు మాకు కావాలి; ఇస్తే నేర్చుకుంటాము అని అడిగారు. హిందూమతం గురించి ప్రత్యేకమైన పుస్తకం యింత వరకూ కనబడలేదు. తర్వాత దానిమీద పెద్దచర్చ అయింది. అతను Who is God in Hinduism? అని అడిగాడు. అక్కడ ఉన్న పెద్దపెద్ద పండితులు వైష్ణవులు, మైలాపూరు శైవులు, మహాపండితులు శాక్తేయులు వారికి తోచిన విధంగా బ్రహ్మ, విష్ణు, శక్తి అని చెప్పారు. ఇందులో ప్రతీవాడు దేవుడుకాదు. బ్రహ్మ సృష్టికర్త!

సర్వాధికారి అయిన బ్రహ్మవెనకాల ఇంకోటి ఉంది. ఈ భూగోళంమీద జరిగే సృష్టికి ప్రజాపతులు సృష్టి కర్తలు సూర్యగ్రహగోళాలకు ఈ బ్రహ్మ సృష్టికర్త అనుకున్నా ఇటువంటి సౌరకుటుంబాలకు అనేక మంది బ్రహ్మలున్నారు. ఇదే దశబ్రహ్మలకథ!

ఇవన్నీ ఒక బ్రహాండగోళంలో వున్నాయి. ఇట్లాగే సృష్టీ ద్వీపాలను విశ్వములు Inland Universes అంటారు. సైన్సులో ఈ విశ్వంలో పదార్థంగా వ్యాపించివుంది. అది మన వేదంలో వున్న శబ్దానికి సరైన ఇంగ్లీషు అనువాదం. అనేక కోటి బ్రహ్మండవములున్నాయని మహానారాయణోపనిషత్తులో చెప్పబడినది. ఆకాశంలో, భూమిలో ఎట్లాఅయితే ధూళి తేలుతుందో ఆవిధంగా అనేక బ్రంహాండాలు ఈ విశాల విశ్వాకాశంలో తేలుతున్నాయి.

ఇందులో దేవుడెక్కడ? ఎవరు దేవుడని చెప్తాము? అంటే నేను చెప్పాను. Hinduismలో God is no where and Every where. He is every where But seen Nowhere అంటే అన్ని చోట్లా ఉన్నవాడు ఎక్కడా కనబడడు. గాలి అన్నిచోట్లా ఉన్నవాడు ఎక్కడా కనబడడడు ఉదాహరణ కావాలంటే గాలి అన్నిచోట్లా వుంటుంది. అంటె లెన్సు, టార్చిపుచ్చుకొని గాలికోసం ఊరంతా వెతికితే గాలి కనబడుతుందా కనబడదు. నా సిద్ధాంతం ప్రకారం గాలినాకు ఎక్కడా కనబడలేదు అంటారు నాస్తికులు ఆకాశం ఉందని చూస్తే కనబడుతుందా, ఖాళీస్థలం ఉన్నదా? అంటే ఉన్నది! మనం అంతాదాంట్లోనే ఉన్నాం కాబట్టి ఆకాశం వుండి తీరాలి కానీ ఫలానాచోట ఆకాశం ఉన్నదని పట్టుకోవడానికీ, బరువు, తూకం చూడటానికి దానికి లేవు! ప్రతీవస్తువు యిది ప్రారంభం ఇది అంతం అని చెప్పవచ్చు. ఆకాశం

ఎక్కడ ఉన్నదని ఐన్‌స్టైయిన్, యూరఫ్ సైంటిస్టు ఐనాగాని కనుక్కోలేదు.

'అనాద్యంతం పరంబ్రహ్మ నసత్వం నాసదుచ్యితే'

అని ఋగ్వేదంలో చెప్పబడింది. ఇది ఆ'సతు' కాదు ఆ'సత్తు' కాదు. చివరికి తీసుకొచ్చి 'అనాద్యంతం' అంటే అదీ అంతంలేని విశ్వ - మూల- పదార్థం ఒకటే, బ్రహ్మ దానికి పరిధి సరిహద్దు ఏ ఒక్కచోట ఏమీ కనబడటం లేదు. అందుచేతనే Hinduismలో God is every where but found no where అని చెప్పిన కారణం!

మీ హిందువులు నమ్మేది ఒకే దేవుడున్నాడని - కాని కొలిచేది. అనేక దేవుళ్ళను. అంటే హిందూయిజంలో అన్ని రకాల ఆకారాల దేవుళ్ళ పై ఎందుకున్నారు అని అంటే ప్రాణశక్తి అన్నది అంతా ఉన్నది. మనుషులు ఇన్ని రకాలు ఉన్నారన్నది అబద్ధం అయితే ఇన్ని మమష్యులలో ఒకే ప్రాణశక్తీ ఉన్నది అనేది అసత్యం. ఈ రెండు సత్యమే ఎందువల్లనంటే హిందువులు నమ్మేది ఒకే దేవుడ్నికాని కొలిచేది ఆయన అనేక రూపాలని.

ఎన్ని కొమ్మలున్నా చెట్టుకు ఒకేమ్రాను ఉంటుంది. అందుకని ఎవరికి అందుబాటులో ఉన్న కొమ్మ పుచ్చుకొని వాడు పైకివెళతాడు అందరూ చేరేది మ్రానునే, ఈ మాట చెప్పగానే అమెరికను I have never found Such a mas, You must put this into writing అని వాడాశ్చర్యపోయాడు. దాని ఫలితమే నేనురాసిన హిందూయిజం అనే పుస్తకము!

అందులో నేను నిర్ధారణచేసిన మొదటి విషయం ఏమిటంటే హిందూమతం కేవలం మూఢమతం కాదు సైన్సుయోగం అని! దీనికి పైనచెప్పిన మతాలకు ఉన్న లక్షణాలు ఏవీలేవు: శాశ్వతసత్యాన్ని అర్థం

చేసుకోవడం, చేసుకోలేకపోవడం ఉంటుంది కాని మార్పిడి ఉండదు.

సాధన, జపం, ధ్యానం వల్లనే తన ఆత్మయొక్క కృషిద్వారా ఎవరయినా, ఎక్కడైనా ఏ ప్రదేశంలోనైనా సరే దీన్ని పొందవచ్చు అని చెప్పిన ఒకటే ఒక్క 'విశ్వమతం' హిందూమతం. అందువల్లనే ఏ హిందూగ్రంధాలలోనూ, హిందువులు మాత్రమే తరిస్తారని రాయరు. భగవద్గీత నమ్మినవాళ్ళకే స్వర్గం వస్తుందని, ఇతరులంతా నశిస్తారని కాని ఈ వ్రాతప్రతులలో మనకు ఎక్కడా కన్పించకపోవడానికి కారణము ఇదే! కారణం ఇది మానవజాతి అందరికీ ఉపయోగపడే సిద్ధాంతం! ఎందుకంటే మొట్టమొదట మానవజాతీ కుటుంబం ఎప్పటి నుంచి వచ్చిందో హిందూమతం కూడా అప్పటినుంచి ఉన్నది! అప్పుడు ఇంకా రెండవమతం లేదు, కాబట్టి ఇంకో 'మతం-మార్పిడి' అనే భయంలేదు.

'అన్నం బ్రహ్మేతి విద్వాన్' అంటే ప్రాణమే బ్రహ్మము పిల్లవాడికి! పిల్లవాడికి మొట్టమొదట అన్నం తింటేనే కడుపు నిండుతుంది! అందువల్ల అదేసత్యం అన్నం యొక్క సారం ప్రాణం! ఈ ప్రాణం మూలాన మనసు పోషించబడుతోంది! ప్రాణం, శరీరం ఉందని మనస్సు వల్లనే తెలుస్తుంది! అలాపోతే తర్వాత 'ఆనందం బ్రహ్మేతి విజానీయాత్' - ఆనందమే బ్రహ్మ అని తెలుసుకున్నాడు కాబట్టి వాడికి అన్ని మాయశరీరం! మనస్సు ప్రాణశక్తిని యిచ్చి అంతరాత్మని పోషణ చేస్తున్నాడు! అంధువల్ల వేదంలో 'అహమన్నం అహమన్నం అహమన్నం' మన్నాడో అంటే నేనే అన్నం - నేనే అన్నింటినీ తినేవాడినని అర్థము! 'ఈ జీవుడిరూపంగా జన్మించింది, జీవుడికి ఆహారం అయింది' అదే పదార్థం, వెనుక ఉండే శక్తి అదే! మనస్సూ అదే! సర్వమైన మూలమైన వాడికంటే ఆనందమైంది! 'ఆనందో బ్రహ్మేతి

విజానియాత్ అన్న హిందూమతంలో ఉన్న ఈ మంత్రాన్ని బట్టిచూస్తే ఇది మూఢవిశ్వాసమో, ప్రయోగమో మనకే తెలుస్తుంది!

యోగశాస్త్రం ప్రకారం ఏ ఆహారం తింటే ఏ ఫలితం వస్తుందో చూడాలంటే తనని పరిశోధించుకొని పరిశీలించుకోవలసినదే! లాబ్‌లో సీసా పరిశోధనవల్ల సీసా రిజల్ట్సు వస్తాయికాని జీవితసత్యాలు రావు! అందుకని హిందూమతం 'రీసెర్చి' చేసే లేబలేటరీ శరీరమే! రామాయణం!

మహాభారతం మూలల్లో వేదాల్లో చెప్పబడిన ఈ మహత్తరమైన సత్యంను వేదముల సంహితంగా రూపొందించారు! వేదం అంటే సమగ్రమైన విజ్ఞానం! అందులో (శరీరంలో) ఒక సబ్జక్టు ఉన్నదనిగాని, లేదనిగాని తీసి వెయ్యటానికి వీలులేదు! ఈ విశ్వంలో ఏదైతే ఉన్నదని చెప్పబడిందో అదంతా శరీరంలో అంగాంగభావంగా అయి ఉన్నదన్నమాట! ఈ విశ్వం గురించి చెప్పేది వేదం!

ప్రతీవారూ - వారు ఉన్న దశలో అర్థమైనంతలో దేవుని గురించి తెలియచెప్పాలి! పుట్టిన తర్వాత కళ్ళు తెరవంగానే కన్పించేది తల్లిదండ్రులు! తార్కికంగా మాట్లాడితే నీకు తండ్రి ఫలానా అని ఋజువేది? తల్లి చెప్పితే నమ్మాలి! ఎక్కడికి వెళ్ళి ప్రయోగం చేసినా అసలు తన తండ్రి ఎక్కడ ఉన్నాడో, కనుక్కోలేడు! సృష్టిలో మొట్టమొదట కనబడేది తల్లికాబట్టి 'మాతృదేవోభవ' అనేది మొదటి భౌతికసత్యం. తల్లి చెప్పిన రెండవ సాక్ష్యం మీద ఆధారపడినదాన్ని 'పితృదేవోభవ' అన్నారు! హిందూవిజ్ఞానానికి జీవితం అనే స్కూల్‌లో తల్లిదండ్రులే మొదట శిక్షణనిస్తారు! అందువల్లనేపూర్వం తల్లిదండ్రులకు మ్రొక్కి ఏ పనియైనా ప్రారంభం చేయమన్నారు: తల్లిదండ్రులకు ఎందుకు మ్రొక్కాలి! ఇది

విజానియాత్ అన్న హిందూమతంలో ఉన్న ఈ మంత్రాన్ని బట్టిచూస్తే ఇది మూఢవిశ్వాసమో, ప్రయోగమో మనకే తెలుస్తుంది!

యోగశాస్త్రం ప్రకారం ఏ ఆహారం తింటే ఏ ఫలితం వస్తుందో చూడాలంటే తనని పరిశోధించుకొని పరిశీలించుకోవలసినదే! లాబ్‌లో సీసా పరిశోధనవల్ల సీసా రిజల్ట్సు వస్తాయికాని జీవితసత్యాలు రావు! అందుకని హిందూమతం 'రీసెర్చి' చేసే లేబలేటరీ శరీరమే! రామాయణం!

మహాభారతం మూలల్లో వేదాల్లో చెప్పబడిన ఈ మహత్తరమైన సత్యంను వేదముల సంహితంగా రూపొందించారు! వేదం అంటే సమగ్రమైన విజ్ఞానం! అందులో (శరీరంలో) ఒక సబ్జక్టు ఉన్నదనిగాని, లేదనిగాని తీసి వెయ్యటానికి వీలులేదు! ఈ విశ్వంలో ఏదైతే ఉన్నదని చెప్పబడిందో అదంతా శరీరంలో అంగాంగభావంగా అయి ఉన్నదన్నమాట! ఈ విశ్వం గురించి చెప్పేది వేదం!

ప్రతీవారూ - వారు ఉన్న దశలో అర్థమైనంతలో దేవుని గురించి తెలియచెప్పాలి! పుట్టిన తర్వాత కళ్ళు తెరవంగానే కన్పించేది తల్లిదండ్రులు! తార్కికంగా మాట్లాడితే నీకు తండ్రి ఫలానా అని ఋజువేది? తల్లి చెప్పితే నమ్మాలి! ఎక్కడికి వెళ్ళి ప్రయోగం చేసినా అసలు తన తండ్రి ఎక్కడ ఉన్నాడో, కనుక్కోలేడు! సృష్టిలో మొట్టమొదట కనబడేది తల్లికాబట్టి 'మాతృదేవోభవ' అనేది మొదటి భౌతికసత్యం. తల్లి చెప్పిన రెండవ సాక్ష్యం మీద ఆధారపడినదాన్ని 'పితృదేవోభవ' అన్నారు! హిందూవిజ్ఞానానికి జీవితం అనే స్కూల్‌లో తల్లిదండ్రులే మొదట శిక్షణనిస్తారు! అందువల్లనేపూర్వం తల్లిదండ్రులకు మ్రొక్కి ఏ పనియైనా ప్రారంభం చేయమన్నారు: తల్లిదండ్రులకు ఎందుకు మ్రొక్కాలి! ఇది

మూఢవిశ్వాసం అంటే నేలను విడిచినవాడు ఆకాశానికి ఎక్కలేనట్లుగా వీడు తన జన్మను విడిచిపెడితే ఉన్న కొమ్మను తానే విరగ్గొట్టుకున్నట్లవుతుంది! అందువల్ల పుట్టగానే తల్లిదగ్గర పాలు త్రాగుతాడు! ఈ పాలుత్రాగితేనే వాడికి జీర్ణమయి ప్రాణం వస్తుంది! ఇవి ఎలా జీర్ణమవుతాయో తెలిస్తేగాని తాగను అంటే తెలిసేలోపు వీడు చస్తాడు! పిల్లవానిలాగే ఈ జగత్తుని గురించి, భగవంతుని గురించి తెలిశాకనే జపధ్యానాలు చేస్తాను అంటే పిల్లవాడు పాలుచరిత్రComposition తెలిశాక తాగుతాను అన్నట్లే ఉంటుంది! ముందు క్రియ తర్వాత అనుభవం జీవితంలో కూడా ముందు మనం పుడుతున్నాము! పుట్టేటప్పుడు ఎలా పుడుతున్నామో మనకు తెలియదు ఎందుకు పుడుతున్నాం అంటే ఎవరూ చెప్పరు!

ఎందుకు బ్రతుకుతున్నామో కూడా చాలామందికి తెలియదు? కాని బ్రతుకుతున్నాము! ఈ బ్రతికేటువంటి విధానంలో నుంచే మనం తెలుసుకోవాలి! అందుచేత ముఖ్యంగా జీవితంలో ఆత్మ పరిశీలనద్వారా తెలుసుకోనేది మొదటి సత్యం! ఈ జ్ఞానం యొక్క సమగ్రస్వరూపం యిది! ఏది జ్ఞానం అని చెప్పటానికి పురాణములు! వేదాలు ఉపనిషత్తులలోని వస్తువులు విశదీకరించాయో ఆ మూలవస్తువు గురించే మీకు చెప్పాను! సైన్సు దృష్టిలో రామాయణ, భారతములకు అన్వయం చేసి దీన్ని చూసుకోవచ్చు! అందువల్ల యోగవాశిష్ఠంలో వశిష్ఠులవారు యోగం అంతా రామునికి ఉపదేశించారు! అలాగే ఈ రోజున Science of the Science అని చెప్పబడేది 'రాజవిద్య' అంటే సైన్సు అంతా విజ్ఞానము, కాని ఈ సైన్సు, అంతా తెలిపే అంతరాత్మ, మనస్సు గురించి చెప్పే విజ్ఞానాన్నే

జ్ఞానానం జ్ఞానముత్తమం అని భగవద్గీతలో 'రాజవిద్యా రాజగుహ్యాం పవిత్ర మిదమోత్తమమ్' (అ. 9-2శ్లో) అని చెప్పబడింది. ఇది పవిత్రమైనది. సర్వవిజానాన్ని దేనివల్ల తెలియబడుతుందో ఈ మనస్సు ఎట్లా పనిచేస్తుందో ఆ విజ్ఞానాన్నే 'ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞా ప్రతిజ్ఞా' అని వ్యాసుడు చెప్పాడు.

ఈ చెప్పే బ్రహ్మసూత్రాలు ఏలాంటివంటే ఒక మెతుకుచూస్తే గిన్నెతో అన్నమంతా ఏట్లా తెలుస్తుందో ఒక వస్తువుగురించి చెబితే సర్వసృష్టియొక్క రహస్యం తెలిపేదాన్ని విజ్ఞానం అన్నారు. అన్ని విషయాల గురించీ తెలపడమెలా జరుగుతుందో తెలియడమే జ్ఞానం. అంటే మనస్సు గురించి యోచించితే జ్ఞానం, జ్ఞేయం, పరిజ్ఞానంలా ఈ మూడింటిని గురించి చెప్పే విజ్ఞానం భవద్గీతలో తెలియజేశారు. అందువల్ల అన్నిటికంటే పరమోత్కృష్టమైనది ఈ సైన్సు కాబట్టి దీనిని 'రాజవిద్య' అన్నారు.

విష్ణుపురాణంలో సనత్కుమారునివద్దకు నారదుడు వెళ్ళి 'బ్రహ్మవిద్య'ను ఉపదేశించమని అడుగుతాడు. అయితే ఏం నేర్చుకొని వచ్చావని నారదుని ఆయన ప్రశ్నిస్తాడు. ఇప్పుడు SSLC పాస్‌యైన సర్టిఫికెట్ ఉంటేనేగాని గ్రాడ్యుయేషన్‌లో చేర్చుకోనట్లుగానే పూర్వం ఈ బ్రహ్మవిద్య నేర్పడంలో రోడ్‌మీద పోయేవారందరినీ తీసుకోనేవారు కాదు, అంటే పరాంగన విద్యను ఏం నేర్చుకొన్నావని అర్థం. ఇప్పుడు సైన్సులో ఉన్నట్లుగానే జియాలజీ, అస్ట్రానమీ, ఖగోళము, భూగోళవిద్య, అంతరిక్షము, వృక్షశాస్త్రము, ఆయుర్వేదము, మెడిసన్ ఇట్లా 32 సైన్సుల యొక్క లిస్టు యిచ్చాడు నారదుడు. ఈ రోజున ఇందులో చాలా మనకు తెలియనివే. ఈనాటిసైన్సులో కొన్ని ఉన్నాయి కొన్ని లేవు. ఏ ఋషి దగ్గర నేర్చుకుందీ లిస్టుయిస్తే గాని ఈ అపరవిద్యలు నేర్వరువాళ్ళు. మనస్సుతోటి

తెలుసుకొనే విద్యలు పరిత్యజించి తాత్కాలికముగా మనసును పథునుచేసి బ్రహ్మవిద్యకు తయారు చేసేవారు. దీన్నిబట్టి పూర్వీకులకు ఏసైన్సులూ రాకపోయినా పుష్పకవిమానం తయారు చేశారు! అగస్త్యుడు యంత్ర అధ్యాయమును కణాదుడు అణు సిద్ధాంతాలను వ్రాశారు. నీలుడు సేతువు కడుతుంటె రాళ్ల నీటిలో తేలుతుంటాయి.

ఇది కథలో కావ్యవస్తువుగా చేసిందికాదు. వరంగల్‌లో ఉన్న కోటలో యిప్పటికీ యిటుకలు నీటిలోవేస్తే తేలుతుంటాయి. యే శాస్త్రజ్ఞుడు దీన్ని నిరూపించలేదు! అది సాధారణంగా ఇద్దరు మోస్తేగాని లేవదు. నీటిలోవేస్తే మాత్రం తేలుతుంది! అప్పుడువాళ్ల భారతీయులు చిత్రమైన వాళ్ళని అశ్చర్యపోయారు! అసంబద్ధమైన దాన్ని సాధించి సంబంధ్ధం చేశారు! వీళ్ల ఒక రాయిమీద సప్త(7) స్వరాలు పలికిస్తారు! వరంగల్‌లో ఉన్న శిల్పాలలో కుతుబ్‌మీనార్ చాల పురాతనమైనది! కొన్ని వేల యేళ్ళనాటిది! వానకి ఎండకి తడిసినా యిప్పటికీ దానిపై మన బొమ్మపడేట్లు ఎలా తయారుచేశారో ఇప్పటికి అర్థంకాలేదు వాళ్ళకు! మన మూఢవిశ్వాసాల (Bullock Cortage) లో ఉన్న వేదఋషులచే రూపొందించబడిన ఇనుపస్తంభాలు చేసినవారు ఇప్పటికీ ఉన్నారు! బ్రహ్మవిద్యయొక్క మూలం వీరికి అర్థమౌతుందా! అలాగే ఇప్పటికీ మహానంది వెళ్ళితే 24 గంటలు నంది నోటినుంచి నీరువస్తూనే ఉంటాయి! మేము విద్యార్థులుగా ఉన్నప్పుడు వెనక్కువెళ్ళి పరిశోధన చేశాం! చుట్టూ కొన్నిమైళ్ళ వరకు నీరువచ్చే అవకాశం లేదు! ఆ నీటిలో దిగి నందినోటిలో చెయ్యి పెట్టిగూడా చూశాం! నోటిలోనుంచి నీరువస్తూనే ఉంది! అందులో కనికట్టుగాని, మ్యాజిక్కుగాని లేదు! ప్రాజెక్టులే పడిపోయే ఈ రోజుల్లో, అట్లా

నోటిలోనుంచి నీరు వచ్చేటట్లు ఏ ఇంజనీర్ పెట్టగలడు? అందువల్ల ఈనాటి సైన్సుకు అర్థంగాని అనేక అద్భుతాలు ఆశ్చర్యాలు మనకు విడిచిపెట్టి వెళ్ళిపోయారు ప్రాచీనులు!

వాళ్ళ కాలి గుర్తులు మనకు వదలి వెళ్లారు. కాలిని కొలిచి మనిషిని అంచనా వేయడం మన తెలివీ, అనుభవం, బుద్ధిమీద ఆధారపడి ఉంటుంది. అయితే మహర్షులందరూ ఒక్కొక్కరూ ఒక్కో విజ్ఞానం ఇచ్చారని పురాణాల్లో చదివితే తెలుస్తుంది! 18,000 మంది మహర్షులు 12 సంవత్సరముల పరిశోధనలో తెలుసుకొన్న శాస్త్రాలన్నీ గ్రంథస్థంచేర్చి వొకచోట పెట్టారు. 'అష్టావింశతి సహస్రాని - మహర్షనా ఊర్ధ్వరేతసాం - కలియుగంలో అందరూ అజ్ఞానంలో ఉంటారని, అప్పటికి ఉన్న శాస్త్రవిజ్ఞానాన్ని ఏకస్థంచేసి 'ఎన్‌సైక్లోపిడియా' తయారు చేశారు. వొక్కొక్క మహర్షికి 1410 శిష్యప్రశిష్యులు ప్రొద్దున్న స్నానంచేసి సాయంత్రం మళ్ళీ జపంమొదలు పెట్టివరకు వ్రాస్తునే ఉండేవాళ్లు వారు శాస్త్రాలను ఇలా గ్రంథస్థం చేశారు. ఇందులో కొన్ని వేలు విదేశీయుల దండయాత్రలో తగులపడిపోయినవి పాశ్చాత్య దేశాల మ్యూజియంలోను, ఆర్కియాలజీలలోను కొన్ని భద్రపరుచబడినాయి. వ్రాతప్రతుల నుంచి నేను సంగ్రహించి తయారుచేసిన వాటిలో ఔషదీవిజ్ఞానం గురించి వివరింపబడి ఉంది. అంటే కేవలం మొక్కల గురించి చెప్పేటటువంటిది. టిబెట్‌లో ఇప్పటికీ ఈ అచారం ఉంది.

మనిషికి నక్షత్రం రాశి ఉన్నట్లు వొక మొక్క తీసేటప్పుడు ఏ నక్షత్రంలో తీస్తే ఆ మొక్కకు effect వస్తుందో ఎప్పుడు ఎలా తీయలో శాస్త్రంలో వుంది. 'జీవఔషధాన్ని' తీసేటప్పుడు దానికి ఓ మంత్రం ఉంది. ఆమంత్రంతోటే

తీయాలి. ప్రాణం ఉన్నమనిషికీ, శవానికీ ఎంతతేడా ఉందో అట్లానే మామూలుగా తీసిన మొక్కకి నక్షత్రంలో తీసినదానికి అంతతేడా ఉంటుంది. అంటే ఔషధాలు కూడా జీవించి ఉండే Living formలో medical Service ను చేస్తాయి! జీవఔషధులు తయారుచేయడానికి మాత్రచేసేటప్పుడు దాని నక్షత్రం తత్సంబంధమైన మంత్రముదాని కల్పము ఎన్నిసార్లు మంత్రాన్ని జపించాలో ఎన్నిసార్లు మారాలో తెలియాలి! ఎంత Concentration ఇవ్వలో దానిలో యివ్వబడింది!

అందుకే యిప్పటికీ ఆయుర్వేదంలో 24 సార్లు మారాలి! 14 సార్లు పుతము పెట్టవలసింది! 230 సార్లు భూస్థాపితం చేయ్యవలసింది అని ఉంది. ఇన్నిసార్లు జపం చేస్తే సిద్ధి అవుతుందని ఎట్లా ఉందో, మందు యిచేటప్పుడు కూడా దాని టైముచూసి ఇవ్వాలి! అమృతఘుడియలు అని ఉన్నాయి! ఇది మూడాచారం కాదు! దీనినే యిప్పుడు సైన్సులో బయోసైన్సులో అని కంప్యూటరు చేసి కనుక్కున్నారు! అంటే శరీరం లోని ఉశ్వాస, నిశ్వాసలు Heart beating gross తీస్తే, కొన్ని సమయాల్లో శరీరానినికి యిచ్చినటువంటి ఆహారం గానీ మందుగాని వెంటనే శరీరం అంతా వ్యాపిస్తుంది!

కొన్ని టైములో యిస్తే వెంటనే మరణిస్తాడు! 14,000 సర్జరీలు చేసిన వొక జర్మను డాక్టరు పరిశీలించె ఏ timeలో ఆపరేషన్ చేస్తే పేషెంటు త్వరగా కోలుకుంటున్నాడో, ఏ టైములో వెంటనే మరణిస్తున్నారో దానికి వొక చార్టును తయారుచేశాడు. ఈ సూర్యునిలో నుంచి వచ్చే ఆల్ఫా, బీటా, గామా కిరణాలతో వీటి effect వచ్చిందని A,B,C,D లతో దీనినంతా వివరించి చెప్పాడు కానీ దీని ఫలితమంతా ఏ time లో మందువేస్తే రోగి

బ్రతుకుతాడో! ఏ టైములో మరణిస్తాడన్న విషయాలు జ్యోతిషంలో యివ్వబడింది!

అమృత ఘడియలు, అమృతఘడియలు అంటే అర్థం ఇదే! నిర్దుష్టంగా పరిశోధన చేసి ఇప్పుడు ఉన్న primitive form లో కాకుండా దాన్ని సక్రమంగా సైన్సువాళ్ల west లో ఎట్లా చేస్తున్నారో మనం కూడా సక్రమంగా సాధనచేసి తీసుకొచ్చేటటు వంటి వ్యవస్థకావాలి. దీనికి మన భారతీయ సంస్కృతిని నాశనం చేయకుండా కాపాడాలి! నిప్పురవ్వ ఉన్న దాని నెమ్మదిగా విసిరి మంటచేసి పెంచాలిగాని ఉన్న దానిని పోగొట్టుగో కూడదు! రోగం వస్తే తీసుకెళ్ళి బయట పారెయ్యకుండా మందువేసి రోగం తగ్గించు కోవడంలాంటిది! ఈ సిద్ధాంతం! భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సముద్ధరణ సంస్థ అనేది కేవలం ప్రభుత్వం మీద ఆధారపడకుండా భారతీయుల ఆసక్తి మీద ఆధారపడి ఈ సంస్థ నడవాలని ప్రచారం చేస్తూన్నాము! ప్రతి ఊళ్లో 25 సంవత్సరాలుగా దేశంలో ఉన్నటువంటి మేధావులు ఉన్నతప్పులను తీసేసి బంగారంలో మట్టిని పుటంపెట్టి తీసి బాగుచేసేటువంటి Constructive type of approach కలవాళ్ళకు మనహిందూమతాన్ని సంస్కృతికి రక్షించడం ధర్మమైయున్నది!

ప్రతి సంస్కృతిలోను ప్రతిచోట సత్యాన్ని నూరువాళ్లు అంతా ఆచరించాలంటే మహాత్ములకు తప్ప సామాన్యులకు ఉండదు! సామాన్యులు సత్యం, అసత్యం avearage చేసి బ్రతుకుతుంటారు! అందువల్ల వానిని చంపటానికి వీల్లేదు! ఏ మహాత్ములిచ్చినా మతంలో ఫారంలు ఎట్లాగు ఉండవు! మహాత్ముల ఉపదేశాలను ఆచరించేలేం కాబట్టి మతాన్ని నశింపచేయండి! డాక్టర్లు ఎన్ని మందులిచ్చినా ఎవరో వాకపేషంటు

చచ్చిపోతూనే ఉన్నాడు కాబట్టి దేశంలో డాక్టర్లనందరినీ shoot చేయండి అంటే అర్థంలేదు! మెడిసను సైన్స్! డాక్టర్లు ప్రాక్టిసుచేసేది సైన్సే కానీ ఏ ఇద్దరు డాక్టర్లు వొక మందుఇవ్వరు!

ఒకే విధంగా డయాగ్నైజు చేయరు. వొకే మందు ఇద్దరికి ఇచ్చినా వొక విధంగా పనిచేయదు. అందుకని సైన్సును ఖండించడంలేదు. రోగుల్ని చంపడం లేదు. అంటే సైన్సుకంటే Perfection గా హిందూసంస్కృతి సిద్ధాంతాన్ని మనం హిందూవిజ్ఞానానికి కూడా చెయ్యవలసి వుంది. అపుడు రామాయణం యొక్క పరిశోధనలో లంక ఎక్కడ ఉన్నది. రాముడు ఎక్కడినుంచి ఎక్కడికి వెళ్లారో ఆ విషయాలు రామాయణ చరితామృతము అనే పుస్తకంలో చూడవచ్చు.

పూర్వం వ్యాసమహర్షి ఇట్లా వ్రాస్తు 18 సార్లు భారతదేశం అంతా కాలినడకన ప్రచారం చేస్తూ అనేక పుణ్యక్షేత్రాలు పర్యటన చేశారు. ఆయన ప్రతిక్షేత్రంలోను 12 సంవత్సరాలు ఉండి తపస్సుచేసి ఆ పవిత్రక్షేత్రంలో ఏ మహిమ ఉందో ఆదేవతను ప్రత్యక్షం చేసుకొనేవారు అంతేకాకుండా కొంతశక్తి ధారపోసి అక్కడి దేవతల లక్షణాలు కనుక్కొని వొక ప్రదేశం నుండి ఇంకొ చోటకు 18 సార్లు భారతదేశమంతా తిరిగి, అనేక పుణ్యక్షేత్రాలు పవిత్రంచేసి శిష్యులను తయారు చేసికొని గ్రంధాలు వ్రాస్తు ఈ 18 పురాణాలు బ్రహ్మసూత్రాలు వ్రాశారు అది చూస్తుంటే 1000వ వంతు అయినా ఆయన చేసిందాంట్లో అర్థం చేసుకోగలమా అనిపిస్తుంది.

ఈ విధంగా రామాయణం అంతా కూడా వొక ఆధ్యాత్మికమైన సాధనాంతలము. సైన్సువంటి పరిశోధనలా దాన్ని శోధించి అంతరార్థాన్ని గ్రహించాలి. ఇదే రామాయణ రహస్యం.

★